# మల్లాది వెంకటకృష్ణమూర్తి

## దుప్పటి



ఎవరో తలుపు తడుతున్న చప్పుడు కవితకి వినపడింది. పైన తిరిగే ఫేన్ ఆగిపోయిన సంగతి కూడా తను గ్రహించలేదు ఆ తమకంలో. కరెంట్ లేకపోవడం వల్ల కాలింగ్ బెల్ పనిచేయక, తలుపు తడుతున్నారు.

"ష్. ఎవరో వచ్చారు" చెప్పింది కవిత తన ప్రియుడితో.

"మీ ఆయనేమో?" చెప్పాడా ప్రియుడు కంగారుగా.

"ఆయన రాజోలు వెళ్లారు. రేపు రాత్రికి కాని రారు!".

"అయినా చూడు. మీ ఇంట్లో దాక్కోడానికి సరయిన చోటే లేదు" చెప్పాడతను అటు-ఇటు చూసి.

కవిత లేచి గబగబ చీర కట్టుకుంది. రెండు గదుల ఆ పోర్షన్‌లోని వెనక గదిలోంచి ముందు గదిలోకి వచ్చి తలుపు తెరిచి చూసింది.

ఎదురుగా తల్లి. ఆవిడని చూడగానే రిలీఫ్‌గా నిట్టూర్చి అడిగింది కవిత.

"ఉత్తరం, పత్తరం లేకుండా ఇలా వచ్చావేమిటే?"

"నిన్ను చూడాలనిపించి, పేపర్ కాగితాలు ఎంతదాకా కదిలాయో ఆఫీసులో కనుక్కుందామని" చెప్పిం

చూసింది.

"ఇతను దత్తాత్రేయులు అని నా ఫ్రెండ్"

పరిచయం చేసింది తల్లికి, కొద్దిగా సిగ్గు,సంకోచం కలగలిపి.

అంతా అర్థం అయినట్టుగా కవిత తల్లి వెంటనే చిన్నగా నవ్వి అడిగింది-

"మీ ఆయన వూరెళ్లారా?"

"అవును".

"ఎప్పుడొస్తారు?"

"రేపు"

"అలాగా! కావాలంటే నువు రాత్రికి రా నాయనా. మరేం ఫర్వా లేదు". తన తల్లి తన ప్రియుడితో ఆ మాట చెప్పేసరికి ఆశ్చర్యపోయింది కవిత.

"నేను బాగా బ్రాడ్ మైండెడ్ అన్న సంగతి నీకు తెలీదులే" కూతురి మొహంలోని ఎంబరాస్‌మెంట్‌ని గుర్తించి చెప్పింది కవిత తల్లి చిన్నగా నవ్వుతూ.

"చాలా థాంక్సండి" చెప్పాడు అతను.

"నాక్కాదు. నిజానికి మా అమ్మాయికి చెప్పాలి నువ్వు" నవ్విందావిడ.

ఆ రాత్రి కవిత ప్రియుడు మళ్లీ వచ్చాడు. ముందు గదిలో అత్తగారు పడుకుంటే, వెనక గదిలో కవిత, ఆమె ప్రియుడు పడుకున్నారు.

అర్థరాత్రి తలుపు చప్పుడైంది. తలుపు కన్నంలోంచి చూసింది కవిత తల్లి. తలుపవతల చేతిలో పెట్టెతో

దావిడ లోపలికి వచ్చి. వెనక గదిలోంచి తొంగి చూసి, అల్లుడికి గుండీలు పెట్టుకుంటూ ఓ కొత్త వ్యక్తి రావడం గమనించిన కవిత తల్లి వెంటనే కూతురి వంక ప్రశ్నార్థకంగా

నిలబడ్డ తన అల్లుణ్ణి చూసి ఆవిడ వులిక్కిపడింది.

"వస్తున్నాను" అని అరిచి కవిత గది తలుపు తట్టి, అల్లుడొచ్చిన సంగతి చెప్పింది కవిత తలుపు తీయగానే.

"ఇప్పుడెలా!" భయంగా అడిగింది కవిత.

కొన్ని క్షణాలు ఆలోచించి బయటి తలుపు తీసింది అత్తగారు. అల్లుడు రాగానే కుశల ప్రశ్నలయ్యాయి.

తన పెట్లోంచి ఓ కొత్త దుప్పటి తీసి, కూతురికి సైగ చేసింది పట్టుకో మన్నట్టుగా. తల్లీ కూతుళ్లిద్దరూ ఆ దుప్పటిని చెరో చివర పట్టుకుని అతనికి చూపిస్తుంటే, కవిత తల్లి లౌక్యం అర్థం చేసుకున్న కవిత ప్రియుడు మోకాళ్ల మీద పాకుతూ ముందు గదిలోంచి బయటకు వెళ్లి పోయాడు. దుప్పటి అడ్డుగా వుండడంతో కవిత ప్రియుడు బయటికి వెళ్లడం ఆమె భర్త కళ్లబడలేదు.

"అమ్మయ్య. రేపటి దాకా రారను కుంటున్నాను. వచ్చి మంచి పని చేసా రండి" చెప్పింది కవిత.

వెనక గదిలోకి వెళ్లబోయాడు కవిత భర్త.

కవిత పై ప్రాణాలు పైనే పోయాయి. లోపల దాక్కోడానికి చోటు లేదు.

కవిత అత్తగారు చెప్పింది అల్లుడితో-

"నాయనా ఈ దుప్పటి నీ కోసం అల్లాను. ఓ సారి చూడు నాయనా ఎలా వుందో!"

"బావుందండీ. మీరే అల్లారా?" అడిగాడు కవిత భర్త.

"అవున్నాయనా. నీ కోసం అల్లాను" చెప్పిందావిడ.

"వచ్చేది చలికాలం. మీరుంచుకో వచ్చుగా?" అన్నాడు కవిత భర్త.

"మా ఆయన బ్రతికుండగా ఇలాంటివి చాలా అల్లాను నాయనా. ఇప్పుడు నాకు వాటి అవసరం రావడం లేదు" చెప్పింది కవిత తల్లి దాన్ని అల్లుడికి ఇస్తూ. ■

